| 35 | P. Nirmala | IInd B.SC (B.B.Z) | P. Nirmala. |
| 36 | G. Lakshmi | IInd B.SC (C.B.Z) | G. Lakshmi |
| 37. | G. vinitha Reddy | IInd B.Com (CCS) | G. vinitha. |
| 38. | R. Divya | IInd B.Com (CCS) | R. Divya |
| 39 | S. prabhakumari | Ist B.Com (C.C.S) | S. prabhakumari |
| 40 | L. Devi . | Ist B Com (CCS) | L. Devi |
| 41. | T. Mounika | Ist. B.COM. (C.C.S) | T. mounika. |
| 42. | M. nagalaxmi | IInd B.SC (C.B.Z) | M. nagalaxmi |
| 43. | A. aparna | IInd B.SC (C.B.Z) | A. aparna |
| 44. | S. Sowmya | 1st B.COM (C.C.S) | S. Sowmya |
| 45. | B. Geetha | 1st B. Com (Voc) | B. Geetha |
| 46. | D. Nirmala | Ist B.COM (VOC) | D. Nirmala |
| 47. | P. Jyothi | 1st B.Com (voc) | P. Jyothi |
| 48 | L. Jayamma | II B.Com (CCS) | L. Jayamma |
| 49 | S. Lovasi | 1st B.A (H.P.T) | S. Lovasi |
| 50. | K. Jyothsna | Ist B.Sc (C.B.Z) | K. Jyothsna. |
| 51 | Y. kalyani | Ist B.Sc (C.B.Z) | Y. kalyani |
| 52. | U. Dhanalaxmi | Ist B.SC (C.B.Z) | U. Dhanalaxmi |
| 53. | Y. Komeswari | Ist B.SC (C.B.Z) | Y. Kameswari |
| 54. | K. Likhitha Achari | Ist B.SC (C.B.Z) | K. Likhitha Achari |
| 55. | M. Lavanya | Ist B.SC (C.B.Z) | M. Lavanya |
| 56 | M. Tejeswari | Ist BSC (CBZ) | M. Tejeswari |
| 57 | T. Bharathi | IInd BSC (CBZ) | T. Bharathi |
| 58 | P. Urbasi | IInd BSC (CBZ) | P. Urbasi |
| 59. | P. Tejeswari | II B.SC (C.B.Z) | P. Tejeswari |
| 60 | P. Nandini | II B.SC (C.B.Z) | P. Nandini |

| S.No | Name of the student | | Signature |
|---|---|---|---|
| 61 | B. Sudharani | 1st B.com (VOC) | B. Sudharani |
| 62 | D. pushpalatha. | 1st B.com (VOC) | D. pushpalatha. |
| 63 | P. Laxmi | 1st B. Com (C.C.S) | P. Laxmi |
| 64 | K. Bhavani | 1st B.COM (C.C.S) | K. Bhavani |
| 65. | B. Prameela | 1st B.com (voc) | B. Prameela. |
| 66 | V. karishma | 1st B.com (voc) | V. karishma |
| 67 | T. mrunalika | 1st B.com (voc) | T. mrunalika |
| 68. | B. suneetha | 1st B. com [Voc] | B. suneetha |
| 69. | S. Gowthami | 1st B. com [Voc] | S. Gowthami |
| 70 | S. chinnammadu | IInd BSC (CBZ) | S. chinnammadu |
| 71 | B. Hemalatha | IInd B.S.C (C.BZ) | B. Hemalatha |
| 72 | B. Indu | IInd BSC (C.B.Z) | B. Indu |
| 73 | A. sandhya | IInd B.SC (CBZ) | A. sandhya |
| 74. | S. Simhachalam. | IInd B.SC (C.B.Z) | S. Simhachalam |
| 75 | P. Neelaveni | Ist B COM. (CCS) | P. Neelaveni |
| 76 | Gowripathro | IInd BCOM (CCS) | Gowripathro |
| 77 | B. madhavi | IInd BCOM (CCS) | B. madhavi |
| 78 | B. Sandhya Rani | IInd B.com (voc) | B. Sandhya Rani |
| 79 | D. Vijayalakshmi | IInd B.BSC (CBZ) | D. Vijayalakshmi |
| 80 | L. sakunthala | IInd B.COM (VOC) | L. sakunthala. |
| 1. | K. sailaxmi | IInd B.COM (CCS) | K. sailaxmi |
| 2. | S. kalavathi | IInd BCOM (CCS) | S. kalavathi |
| 3. | P. DEVika Rani. | IInd. B.com (Voc) | P. D. Rani |
| 4 | T. Sravani | IInd. B.Com (CCS) | T. Sravani |
| 5 | P. Lakshmi | IInd B.COM (VOC) | P. Lakshmi |
| 6 | L. Dhanalaxmi | II B.com (Voc) | L. Dhanalaxmi |
| 7 | D. Neeraja | IInd B.com (VOC) | D. Neeraja |
| | R. Lakshmi | IInd B.com (CCS) | R. Lakshmi |
| | N. Mohini | IInd B.Com (Voc) | N. Mohini |



| S-NO | Name of the student | | signature. |
|---|---|---|---|
| 90 | M. ASWINI | II Bcom (VOC) | M. ASWINI |
| 91. | L. HariPriya | II Bcom (VOC) | L. HariPriya |
| 92. | M. Amulya | II B.com (CCS) | M. Amulya |
| 93. | M. Latha | II B.com (CCS) | M. Latha |
| 94. | G. kalavathi | II CBZ | G. kalavathi |
| 95. | K. Bhagya lakshmi | I CBZ | K. Bh |
| 96. | A. Aruna kumari | I CBZ | A. Arunakumari |
| 97. | I. Kanthamma | I BSC (CBZ) | I. Kanthamma |
| 98. | R. Jayalaxmi | I BSC (CBZ) | R. Jayalaxmi |
| 99 | B. Naveena | I BSC (CBZ) | B. Naveena |
| 100 | M. Swathi | 1st BSC (C.B.Z) | M. Swathi |
| 101 | N. Hari | senior student | |

చర్చ                                                   Date: 05.03.2018

ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని "women empowerment cell" విభాగం వారి ఆధ్వర్యంలో 08.03.2018 న మహిళా దినోత్సవం సందర్భంగా తేది 06.03.2018 న ఉదయం [illegible] వివిధ పోటీలను నిర్వహించనున్నారు కావున ఆసక్తి గల మహిళా విద్యార్థులు దిగువ ఇచ్చిన పోటీలకు వారి పేర్లు రేపటి లోగా అనగా 05.03.2018 సాయంత్రం 4pm లోపల నమోదు చేసుకోవలసిందిగా కోరుచున్నాము

వ్యాసరచన పోటీలు : స్త్రీ - సమాజ వాస్తు శిల్పి, Lady -. real architect of society

చిత్ర లేఖన పోటీలు : స్త్రీ శక్తి, సామర్థ్యం, స్వభావము, Dynamic Lady

పాటల పోటీ : స్త్రీ సాధికారత కు సంబంధించిన ఏదైనా పాట

సమయం : 06.03.2018 11 గం. నుండి సెమినార్ shed - III లో పోటీలు ప్రారంభమగును.

[signature] 5/3/18

III BSc CBZ [signature]
II BSc CBZ [signature]
I CBZ/BHC K - [signature]
III BHC [signature]
B.com [signature]
I Bcom (CCS & Voc) [signature]
III MPC MPC cluster [signature]
I Bcom (CA & Voc) [signature]
I MPC & MPCs [signature]
III BSc physics cluster [signature]
III BA History [signature]
II BA - [signature]
I BA - [signature]

మన టెక్కలి

సాక్షి

## వియ్ వాంట్ జస్టిస్

● దిశ హత్యకు నిరసనగా ర్యాలీ చేపట్టిన డిగ్రీ కళాశాల విద్యార్థులు

టెక్కలి: వెటర్నరీ వైద్యురాలు 'దిశ'ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించి, మహిళా లోకానికి న్యాయం చేయాలని కోరుతూ టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఇందిరాగాంధీ జంక్షన్ వరకు పాత జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. వియ్ వాంట్ జస్టిస్ అంటూ విద్యార్థులంతా [illegible] ... వెనుకబడిగారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ దిశ హత్య నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లో ఉద్యమాలు చేస్తున్నారని, [illegible] ... కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్.గో పాలరావు, అధ్యాపకులు కె.రామారావు, ఆర్.వ [illegible], బి.ఆదినారాయణ, జయలక్ష్మి, [illegible], బాలకృష్ణ, సునీత, [illegible], విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

## పోరాటాలతో సమస్యలను సాధించుకోవాలి

టెక్కలి: సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో వెనుకబడి ఉన్న శ్రీశయన కులస్తులంతా ఐకమత్యంగా పోరాటాలు చేసి, సమస్యలను సాధించుకోవాలని ఆ సంఘం ప్రతినిధులు ఇర్ల మోహనరావు, లొట్టి రామారావు, గేదెల పాపారావు కోరారు. కోటబొమ్మాళి, కొత్తపేట గ్రామాలకు చెందిన సంఘం ప్రతినిధులతో ఇండియన్ బ్యాంకు వెనుక భాగంలో కార్తీక వనభోజన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన చిన్నారులు, పెద్దలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎంతో సందడిగా కార్తీక వనభోజనాలు చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఎల్.సంపత్‌కుమార్, బి.ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 'మా గ్రామంలో తారతమ్యాలు లేవు'

టెక్కలి: తమ గ్రామంలో దళితులు, ఇతర కులాల వారి మధ్య ఎటువంటి తారతమ్యాలు లేవని అంతా అన్నదమ్ముల్లా ఉంటున్నామని టెక్కలి మండలం పరశురాంపురం గ్రామానికి చెందిన దళితులు స్పష్టం చేశారు. తమ మధ్య విభేదాలు కలిగించే విధంగా కొంతమంది తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారంటూ సీఐ నీలయ్యకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో యాదవ కులానికి చెందిన కొరాడ కామేష్‌పై ఎస్సీ కులానికి చెందిన అరుణకుమారి చేసిన ఫిర్యాదు అవాస్తవమని పేర్కొన్నారు. అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. ఇటువంటి ఫిర్యాదులతో విభేదాలు సృష్టించవద్దని వెంకటేష్, గణపతి, రామయ్య, వేణు, కాంతారావు, చిన్నారావు, రిమ్మారావు తదితరులు సీఐని కోరారు.

# "We Want Justice"



Programme :

Date: 04.12.2019.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల టెక్కలిలో "Women Empowerment Cell" విభాగం వారి ఆధ్వర్యంలో వెటర్నరీ వైద్యురాలు "దిశ"ను దారుణంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించి మహిళా లోకానికి న్యాయం చేయాలని కోరుతూ టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఇందిరాగాంధీ జంక్షన్ వరకు పాత జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులందరు "వియ్ వాంట్ జస్టిస్" అంటూ విద్యార్థులంతా నినదించారు. మహిళల రక్షణ కోసం చట్టాలను మరింత కఠినతరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

Principal :

Staff members.

Women Empowerment Cell Convener : [signature]

NAAC Coordinator :

IQAC Coordinator :

Women Empowerment Cell Members :

42

# ADOLESCENTS HEALTH RIGHTS & PROTECTION

43

4-12-2020

మహిళలు రక్షణ, ఆరోగ్యం అవగాహన చేసుకోవాలని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి టి. హరిత అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, న్యాయవాదులు, అధికారులు పాల్గొన్నారు.

మన టెక్కలి

సాక్షి గురువారం 12 డిసెంబర్ 2019

## మహిళలకు మరింత భద్రత

ఏపీ దిశయాక్ట్‌కు కేబినెట్ ఆమోదం • సీఎంకు మహిళలు కృతజ్ఞతలు

టెక్కలి: మహిళలకు అండగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆమోదించిన బిల్లు దేశానికి ఆదర్శంగా నిలిచింది. మహిళలకు రక్షణ కోసం కేబినెట్‌లో ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టింది. ఏపీ కేబినెట్ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా (సవరణ) బిల్లు-2019 (ఏపీ దిశయాక్ట్), ఆంధ్రప్రదేశ్ స్పెషల్ కోర్ట్స్ ఫర్ స్పెసిఫైడ్ అఫెన్సెస్ అగైనెస్ట్ విమెన్ అండ్ చిల్డ్రన్ యాక్ట్ 2019 బిల్లు ముందుకు వచ్చింది. ఈ బిల్లు ద్వారా అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష, చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడితే మరణశిక్ష, వారం రోజుల్లోగా దర్యాప్తు పూర్తి, 14 రోజుల్లో విచారణ మొత్తం 21 రోజుల్లో తీర్పు, దీంతో పాటు మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాలో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు తదితర చారిత్రాత్మక నిర్ణయాలపై అన్ని వర్గాలు అభినందనలు తెలుపుతున్నాయి. తమకు రక్షణగా సీఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి చక్కని నిర్ణయం తీసుకున్నారని మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



దిశకు నివాళులర్పిస్తున్న వెటర్నరీ వైద్య సిబ్బంది (ఫైల్)

### మహిళలకు భరోసా



### సంచలనాత్మకమైన నిర్ణయం



### అన్నగా ఆలోచించారు



December 4, 2020



Distribution of napkins to girl students.









సాక్షి 24|7
శ్రీకాకుళం
శనివారం 25-1-2020
SRIKAKULAM
గరిష్ఠం 28.0 / కనిష్ఠం 16.0

## మన టెక్కలి

# ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ
- ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం
- బాలికల హక్కులు, రక్షణ చట్టాలపై పెద్దఎత్తున అవగాహన ర్యాలీలు



టెక్కలి: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

టెక్కలి: బాలికలంతా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ సూచించారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో బాలికలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనే విధంగా ధైర్య సాహసాలు ప్రదర్శించాలన్నారు. మహిళల రక్షణకు ఉన్న ప్రత్యేక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రావివలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బి.మాధురి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టెక్కలి ఎస్ఐ బి.గణేష్ విద్యార్థులకు సూచనలు అందించారు. అలాగే బాలికలను వేధించడం, బాల్య వివాహాలు, భ్రూణ హత్యలకు పాల్పడిన వారిని శిక్షించేందుకు కఠినతరమైన చట్టాలు ఉన్నాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు రక్షణగా సచివాలయాల్లో మహిళా పోలీసులు అండగా ఉంటారని గుర్తుచేశారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. దీనితో పాటు బాల్య వివాహాలు నివారించి బాలికల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని కోరుతూ ఐసీడీఎస్ పీడీ మనోరమ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ర్యాలీ నిర్వహించారు.

**అక్షరాస్యతతో పాటు అవగాహన**

నందిగాం: బాలికలు, మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాలను ఎదుర్కొనేందుకు మహిళలందరికీ అక్షరాస్యత, అవగాహన అవసరమని జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు మాదిన శ్రీదేవమ్మ అన్నారు. మండలంలోని లఖిదాసుపురం ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం కృష్ణారావు ఆధ్వర్యం జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. అలాగే నందిగాం కేజీబీవీలో ఎస్ఓ రమ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ బడే రాజేశ్వరరావు మాట్లాడుతూ బాలికల పట్ల ఉన్న చిన్నచూపు తొలగాలని ఆకాంక్షించారు. అలాగే సంతబొమ్మాళి మండలంలోని సంతబొమ్మాళి, కేశవలస, సీతానగరం, నౌపడ, ఆకాశ లక్కవరం తదితర పాఠశాలల్లో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎంలు అప్పలరాజు, రామేశ్వరరావు, వైపీ వర్తనం, రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాలికల సంరక్షణ, ఆరోగ్య, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై మరింత అవగాహన అవసరమని పేర్కొన్నారు.



నందిగాం: చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ రాజేశ్వరరావు



టెక్కలి: రావివలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ఎస్ఐ గణేష్



నందిగాం: చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ రాజేశ్వరరావు

---

"జాతీయ బాలికా దినోత్సవం"



Date: 25-01-20

ప్రభుత్వ డిగ్రీ కళాశాల టెక్కలిలో Women Empowerment Cell విభాగం వారి ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ డా॥ T. గోవిందమ్మ గారి ఆధ్వర్యంలో "జాతీయ బాలికా దినోత్సవం" నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా బాలికలంతా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ టి. గోవిందమ్మ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో Women Empowerment Cell కన్వీనర్ A. జయలక్ష్మి, Women Empowerment Cell members K. వేణు, శ్రీ. నాగమణి గారు, Ch. సునీల గారు, విజయలక్ష్మి, మరియు IQAS కో ఆర్డినేటర్ డా॥ K. రామారావు గారు, మరియు స్టాఫ్ సెక్రటరీ A. రామారావు గారు, మరియు అధ్యాపక, అధ్యాపకేతరులు, విద్యార్థినీ, విద్యార్థుల అందరు పాల్గొనడం జరిగింది.

Principal :

IQAC Coordinator :

Women Empowerment Cell Convener: [signature]

" " Members :

# సాక్షి 24|7

శ్రీకాకుళం

శుక్రవారం 14-2-2020

వాసుదేవ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

## మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలి

టెక్కలి: మహిళా సాధికారత దిశగా మహిళలంతా అడుగులు వేయాలని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఏ.రామారావు సూచించారు. గురువారం జాతీయ మహిళా దినోత్సవం స్థానిక కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. సాధికారత కోసం ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా సాధికారత కమిటీ సమన్వయకర్త ఏ.విజయలక్ష్మి, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ కె.రామారావు, ఉపన్యాసకులు కె.మౌనిక, జి.నాగశాంతి, సునీత, దీపా పాల్గొన్నారు.

# ఈనాడు శ్రీకాకుళం

## మహిళల అభ్యుదయంతోనే సమాజ అభివృద్ధి

టెక్కలి, న్యూస్‌టుడే : మహిళా అభ్యుదయం తోనే సమాజం అభివృద్ధి సాధిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ అప్పోలు రామారావు చెప్పారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సాధికారత, సామాజిక అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తుందన్నారు. ఈ సమావేశంలో మహిళా సాధికారత కమిటీ సమన్వయకర్త జయలక్ష్మి, ఐక్యూఏసీ సమన్వయకర్త కె.రామారావు, కె.మౌనిక, నాగశాంతి, సునీత, దీప తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 11
శ్రీకాకుళం • శుక్రవారం
14 ఫిబ్రవరి 2020
www.andhrajyothy.com

# ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామారావు

**టెక్కలి, ఫిబ్రవరి 13:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం మహిళా సాధికారక కమిటీ నేతృత్వంలో జాతీయ మహి ళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అంపోలు రామారావు మాట్లాడుతూ.. మహిళా సాధికారిత, సామాజిక అభివృద్ధిలో మహిళల పాత్రను వివరించారు. మహిళా సాధి కారిత కమిటీ సమన్వ యకర్త ఎ.జయలక్ష్మి మాట్లాడుతూ.. భారత కోకిల, మొదటి మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు జీవిత చరిత్రను వివరిం చారు. కార్యక్రమంలో ఐక్యూ కో- ఆర్డినేటర్ డాక్టర్ కె.రామారావు, అధ్యా పకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
శ్రీకాకుళం
ఆదివారం 8 మార్చి 2020 16 పేజీలు

# మహిళలు అన్నింటా రాణించాలి




టెక్కలి : ఐతమ్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

ఐతమ్ క్యాంపస్(టెక్కలి), న్యూస్‌టుడే : మహిళలు విద్యావంతులు అవడంతో పాటు సాధికారత దిశగా అడుగులు వేసినప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కొందాడ సోమేశ్వరరావు పేర్కొన్నారు. కె.కొత్తూరు సమీపంలోని కళాశాలలో శనివారం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నప్పటికీ పేదరికం వలన మహిళలు కొంతమంది విద్యను అభ్యసించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్ర్య పోరాటం మొదలుకొని క్రీడల వరకు మహిళలు అన్ని రంగాల్లోనూ తమ సత్తా చాటారని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ డైరెక్టర్ వి.సుధాప్రియ, కార్యదర్శి ఎల్ఎల్ నాయుడు, ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, కేబీ మధుసాహు, జి.వాసంతి, లలితా భవాని తదితరులు పాల్గొన్నారు.

అక్కయ్యవలస(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే : మహిళాదినోత్సవం సందర్భంగా అక్కయ్యవలస విద్యార్థినీ, విద్యార్థులు శనివారం 8వ తేదీ ఆకృతిలో కూర్చొని అలరించారు. అంతకు ముందు విద్యార్థులు నోబ్యాగ్ డే సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాధ, సిబ్బంది పాల్గొన్నారు.

లఖిదాసుపురం(నందిగాం), న్యూస్‌టుడే : సమాజంలో మహిళల స్థానం గొప్పదని వారు అన్నింటా రాణించాలని నందిగాం మండలం లఖిదాసుపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దిలుకు కృష్ణారావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాలలో ముందస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న మహిళా ఉపాధ్యాయులు బెందాళం రత్నం, మహమ్మద్ టీనాబేగం లను దుశ్శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : మహిళల్లో మరింత జాగృతి పెంపొందాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మహిళాదినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. టెక్కలి జిల్లా ఆసుపత్రి ప్రసూతి వైద్యురాలు ఎం.జయలక్ష్మి, కె.కొత్తూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి టి.లక్ష్మీప్రసన్న, ఎక్సైజ్ ఎస్‌ఐ కె.కల్యాణి ముఖ్యఅతిథులు హాజరయ్యారు. ఈసందర్భంగా స్త్రీల ఆరోగ్య సమస్యలు, దిశ యాప్, మహిళలపై అత్యాచారాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల మహిళా సాధికారత కమిటీ కన్వీనరు ఎ.జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ, ఐక్యూఏసీ సమన్వయకర్త కె.రామారావు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు. వారంరోజులుగా నిర్వహిస్తున్న వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.



కోటబొమ్మాళి : అక్కయ్యవలసలో విద్యార్థినీ, విద్యార్థుల మహిళాదినోత్సవ ఆకృతి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే ; మహిళల రక్షణ కోసం రూపొందించిన దిశ మొబైల్ అప్లికేషన్‌తో కొండంత అండ లభించినట్లుందని మహిళా ఉద్యోగులు పేర్కొన్నారు. బూరగాం లోని గ్రామ సచివాలయ ఉద్యోగులు ఇలా దిశ యాప్‌ను చరవాణిలో డౌన్‌లోడ్ చేసుకుని ప్రదర్శించారు.



టెక్కలి పట్టణం : చరవాణిలలో దిశ యాప్‌తో బూరగాం సచివాలయ ఉద్యోగులు



నందిగాం : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు



టెక్కలి పట్టణం : విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న ముఖ్యఅతిథులు

సాక్షి 24|7
శ్రీకాకుళం
శుక్రవారం 6-3-2020

అంగన్‌వాడీ కేంద్రం చిన్నారికి అస్వస్థత
- పురుగొడిన మాత్రలు మింగిన వైనం
- ఆస్పత్రిలో అత్యవసర చికిత్స

# ఆత్మరక్షణ విద్యపై అవగాహన ఉండాలి



ఆత్మరక్షణపై అవగాహన కల్పిస్తున్న కోచ్‌లు

టెక్కలి: ఆత్మరక్షణ విద్యపై విద్యార్థినులకు కనీస అవగాహన ఉండాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా తైక్వాండో కోచ్‌లు ఎన్.శేఖర్, కె.గణేష్ ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్యపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...

ప్రస్తుతం మహిళలపై అత్యధికంగా దాడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి మహిళా ఆత్మరక్షణ విద్యను అవగాహన చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలు జి.నాగశాంతి, ఇంగ్లిష్ అధ్యాపకురాలు కె.మానిక, దీపా కుమారి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి 24|7 శ్రీకాకుళం
ఆదివారం 8-3-2020



| ఎన్నికల చిత్రం | |
|---|---|
| ఎన్నికలు జరిగే మున్సిపాల్టీలు | 4 |
| జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు | 38 |
| ఎంపీటీసీ స్థానాలు | 66 |
| మొత్తం పంచాయతీలు | 118 |
| ఎన్నికలు జరిగే మున్సిపల్ వార్డులు | 10 |

సాక్షి

## మన టెక్కలి

# సాహసం శ్వాసగా.. సాగిపో

- ఆకాశమే హద్దుగా అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వ చర్యలు భేష్
- దిశ చట్టం, 50శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం
- వీర స్త్రీమూర్తులను ఆదర్శంగా తీసుకొని, శ్రమించాలంటూ పిలుపు



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా అధికారులను సన్మానిస్తున్న దృశ్యం

టెక్కలి: ఓ మహిళా మేలుకో. నీవు నువ్వే సాటిగా సాగిపో. ఆకాశమే హద్దుగా అవకాశాలు అందిపుచ్చుకుని.. సమాజం గర్వించే స్థాయికి ఎదిగిపో. అంటూ టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ అధ్యక్షతన మహిళా సాధికారత కన్వీనర్ ఏ.జయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల్లో ఉత్తమ స్థానాల్లో ఉన్న మహిళా అధికారులను ఘనంగా సన్మానించారు. టెక్కలి సీహెచ్‌సీ వైద్యురాలు లక్ష్మీప్రసన్న, ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ కల్యాణి, వైద్యురాలు ఎం.జయలక్ష్మి తదితరులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... మహిళలు మనోధైర్యంతో లక్ష్య సాధన కోసం శ్రమించాలన్నారు. ఉన్నత స్థానం సాధించే విషయంలో అవాంతరాలు ఎదురైతే వాటిని దారి మళ్లించి లక్ష్య సాధన కోసం పాటు పడాలని సూచించారు. చరిత్రలో గొప్ప విజయాలు సాధించిన వీర మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో గత వారం రోజులుగా జరుగుతున్న వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కో-కన్వీనర్ మాణిక, అధ్యాపకులు నాగకాంతి, సుదీపాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

### ఆదిత్య కళాశాలలో..

టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా అధ్యాపకులంతా ఘనంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కె.సోమేశ్వరరావు మాట్లాడుతూ... మహిళలంతా శత శాతం విద్యార్థి సాధించినప్పుడే వారంతా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ వి.సుధాప్రియ, కార్యదర్శి ఎల్ఎల్ నాయుడు, ప్రిన్సిపాల్ ఏఎస్ శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ జి.వాసంతి, లలిత, మాధవి, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



ఆదిత్యలో కేక్‌ను వైస్ చైర్మన్‌కు అందిస్తున్న మహిళా అధ్యాపకులు



డ్యాన్స్ చేస్తున్న ఆదిత్య ఇంజినీరింగ్ విద్యార్థినులు



## చట్టసభల్లో ఎంతో ప్రాధాన్యం



ప్రస్తుత ప్రభుత్వం చట్ట సభల్లో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకంలో మహిళలకు ఎంతో సముచిత స్థానం ఇస్తున్నారు. ఆలయ పాలకమండళ్లు, నామినేటెడ్ పోస్టుల్లో సైతం 50శాతం స్థానాలు మహిళలకే కేటాయించడం సంతోషదాయకం. మహిళల సంక్షేమం కోసం పాటు పడుతున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

– దువ్వాడ వాణి, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## దిశ చట్టం విప్లవాత్మకం



రాష్ట్రంలో మహిళల రక్షణ కలిగించే విధంగా ప్రభుత్వం అమలు చేసిన దిశ చట్టం విప్లవాత్మకమైన నిర్ణయం. ఇటువంటి నిర్ణయాన్ని అమలు చేసిన ముఖ్యమంత్రికి మహిళల తరఫున ధన్యవాదాలు. అంతేకాకుండా ఈ చట్టం అమలు చేయడంలో దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసి, ప్రత్యేక బృందాలను నియమించడం ఎంతో భరోసా ఇస్తుంది. ప్రభుత్వం అమలు చేసిన చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు జరిగే విధంగా అధికారులంతా సమష్టిగా కృషి చేయాలి. మహిళలకు అండగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో చారిత్రాత్మకం.

– ఏ.జయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్, మహిళా సాధికారత కన్వీనర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలి

## మద్య నిషేధంతో మహిళలు ఆనందిస్తున్నారు



రాష్ట్రంలో మూడు విడతలుగా మద్య నిషేధం చేయాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయానికి మహిళలు ఎంతో స్వాగతిస్తున్నారు. కఠినతరమైన నిబంధనలు జారీ చేయడంతో గ్రామాల్లో మద్యం తాకిడి తగ్గుముఖం పడుతోంది. అంతేకాకుండా గ్రామ మహిళా పోలీసులు, మహిళలు, వలంటీర్లు స్వచ్ఛందంగా సమాచారం అందజేస్తున్నారు. మద్యం మహమ్మారి వల్ల కుటుంబంలో ఇబ్బందులు పడుతున్న మహిళలకు ఇప్పుడిప్పుడే స్వాతంత్రం వస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మహిళలు ఆనందంగా ఉంటున్నారు.

– కె.కల్యాణి, ఎస్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ

## మహిళలకు రక్షణగా చట్టాలు



సమాజంలో మహిళలకు జరుగుతున్న దాడులను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు ప్రభుత్వం కఠినతరమైన చట్టాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా దిశ చట్టం మహిళలకు ఒక వరంగా మారింది. అంతేకాకుండా గ్రామ సచివాలయాల్లో ప్రత్యేకంగా మహిళా పోలీస్ వ్యవస్థను రూపకల్పన చేశారు. దిశ యాప్‌తో మహిళలకు మరింత రక్షణ కల్పిస్తున్నారు.

– చింతాడ మంజు, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు

## మహిళలకు ప్రాధాన్యతగా పథకాలు



మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. అమ్మఒడి, విద్యాదీవెన పథకంలో భాగంగా మహిళల బ్యాంకు ఖాతాలకే నగదు జమ చేశారు. అంతేకాకుండా ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో మహిళల పేరుతో రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

సత్తారు ఉషారాణి, మాజీ వైస్ ఎంపీపీ, టెక్కలి

## ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



రాష్ట్రంలో మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. గ్రామీణ ప్రాంతాల్లో మాతా, శిశు మరణాలను పూర్తిస్థాయిలో తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా మహిళల్లో అత్యధికంగా కనిపించే రక్త హీనతను పూర్తిగా నియంత్రించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అదనంగా పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నారు. వీటితో పాటు ఎప్పటికప్పుడు మహిళల ఆరోగ్యంపై వైద్యులతో సమీక్షలు చేస్తున్నారు.

– కె.లక్ష్మీప్రసన్న, వైద్యురాలు, కె.కొత్తూరు, టెక్కలి మండలం

## ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక నిధులు



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం గ్రామైక్య సంఘాల ద్వారా పెద్దఎత్తున రుణాలు అందజేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అవసరమైన రుణాలు అందజేయాలని ఆదేశిస్తోంది. మహిళల్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతోంది.

– కె.ఉమారాణి, వెలుగు ఏపీఎం, టెక్కలి

## మహిళల స్థానం గొప్పది



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

నందిగాం: సమాజంలో మహిళల స్థానం గొప్పదని, వారిపట్ల అందరూ బాధ్యతగా మెలగాలని లఖిదాసుపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం దిలుకు కృష్ణారావు అన్నారు. ఆ పాఠశాలలో ముందస్తుగా మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు బెందాళం రత్నం, మహ్మద్ టీనాబేగం లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.రామారావు, కె.నారాయణరావు, ఆర్.రామారావు, డి.కేశవనారాయణ, డి.శ్రీనివాసరావు, వై.త్రినాథరావు పాల్గొన్నారు.

## స్వచ్ఛదూత్‌కు సత్కారం



స్వచ్ఛదూత్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

సంతబొమ్మాళి: మండలంలోని సీతానగరం ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కె.కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని తెలిపారు. కార్యక్రమంలో రోజూ పాఠశాలను పరిశుభ్రం చేస్తున్న మహిళ స్వచ్ఛదూత్‌ను కాలువ పద్మ, సన్మానించారు. కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.